దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
సోమవారం , 12 - 1 -2026

# చిరుమళ్ళ( సిరిమల్లె )లో తలపతులు, ఆర్తి బిడ్డల అత్యంత ఆదివాసీ ధార్మిక పద్ధతిలో ఘనంగా సమావేశం

**తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెం జనవరి 11:** భద్రాద్రి జిల్లాకరకగూడెం మండలంలోని చిరుమళ్ళ (సిరిమల్లె ) గ్రామంలోని సమ్మక్క సారలమ్మ తల్లుల గుడి ప్రాంగణంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి వచ్చిన అన్ని తలపతులు, పెద్దలు, ఇలువేల్పుల ప్రతినిధులు ఒకే వేదికపై సమవేశం కావడం ప్రత్యేక ఆకర్షణగా ఆదివాసి ఐక్యతకు చారిత్రక ఘట్టంగా నిలిచింది. సుదూర ప్రాంతాల నుంచి ప్రయాణ కష్టాలను కూడా లెక్కచేయ కుండా సమ్మక్కసారలమ్మ తల్లుల పిలుపుకు స్పందించి చేరు కున్న ప్రతి ఒక్కరికీజాతర కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలోమేడారంలో జరగనున్న వేల్పుల సమ్మేళ నంలో తలపతులకు డోలి ఆర్తి,బిడ్డలకు రవాణా భత్యం,ఇతర సౌకర్యాలపై పూర్తిస్థాయిలో సుదీర్ఘంగా చర్చించారు. చర్చించిన అంశాలను మంత్రి సీతక్క దృష్టికి నివేదించుట జరుగునని జాతర కమిటీ తీర్మానించింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి ఆదివాసి తమ అస్తిత్వాన్ని కోల్పోకుండా,తమ సాంప్ర దాయ, సాంస్కృతిక విలువలను కాపాడుకుంటూ, ఐక్యతతో ముందుకు సాగుతూ మేడారం జాతరను విజయ వంతం చేయడానికి అందరూ కృషి చేయాలని నిర్ణయంచారు. ఆదివాసి 9 తెగల చైర్మన్ చుంచు రామకృష్ణ ఆధ్వర్యంలో సమీక్ష సమా వేశం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిరు మళ్ళ (సిరిమల్లె) సమ్మక్క తల్లి ప్రాంగణం జన సమూహంతో



కళకళలాడుతూ, ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. సమాజం



మొత్తం సమిష్టి నిర్ణయంతో, ఐక్యంగా ముందుకు సాగుతూ మేడారం జాతర సందర్భంగా నిర్వహించే 150 కోయత్తూర్ ఇంటి వేల్పుల సమ్మేళనానికి గద్దెల ప్రారంభోత్సవానికి 20 వేల్పులు 50 ఆర్తి బిడ్డల డోలి సమ్మక్క పేరంటాలకు నిధులు కేటాయించాలని చిరుమళ్ళలో తీర్మానిం చారు. ఈ సమావేశాన్ని రాబోయే కార్యక్రమాలను విజయ వంతం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రకటించారు.

# ఉచిత ఆర్చరీ(విలు విద్య) శిక్షణా శిబిరాన్ని ప్రారంబించిన ఎసిపి సాదుల సారంగపాణి





**తొలి సమయం (ప్రధాన ప్రతినిధి) మహబూబాబాద్ జనవరి11:** జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ హై స్కూల్( బాలుర)లో అత్యంత ఘనంగా ఆర్చురీ ఉచిత శిక్షణా శిభిరాన్ని ఏసీపీ సాదుల సారంగపాణి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానుకోట అనేక క్రీడలకు పుట్టినిల్లు అన్నారు అనేక మంది రాష్ట్ర , జాతీయ , అంతర్జాతియ అర్చురీ క్రీడా కారులకు సాదుల ముత్తయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాసటగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉన్నది అన్నారు మానుకోట జిల్లా లో పట్టణానికి చెందిన సాదుల సారంగపాణి పోలీస్ శాఖలో ఉన్నత అధికారిగా(ఎసిపి ) భాధ్యతలు నిర్వర్తుస్తూ ఆర్చారీ(విలు విద్య) లో ప్రావిణ్యం పొందాను అన్నారు, అనేక మెడల్లను సొంతచేసుకున్నారు అన్నారు తన జన్మభూమి మానుకోటలో కూడా ఆర్చురీ(విలు విద్య) విద్యార్థిని విద్యార్థులకు , యువతీ యువకులకు ఆర్చారీ(విలు విద్య)క్రీడను మానుకోట విద్యార్థిని విద్యార్థులకు , యువతీ యువకులకు పరిచయం చేయాలనే తలంపుతో మానుకోట జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో తన తండ్రి జ్ఞాపకర్థంగా ఉచిత ఆర్చారీ(విలు విద్య) శిక్షణా శిభిరాన్ని ప్రారంబించడం గర్వకరణంగా ఉన్నది అన్నారు. చదువులంటే కేవలం పుస్తకాలతో కుస్తీ పట్టడం కాదు... బాలల సంపూర్ణ ఎదుగుదలకు బాటలు పరిచే ఆటలు ఆడటం ద్వారా బృంద స్ఫూర్తి, సహనం, చురుకుదనం, ఏకాగ్రత, పోరాట పటిమ, క్రమశిక్షణ, కొత్తగా ఆలోచించడం వంటి లక్షణాలను పెంపొందిస్తాయి అని అన్నారు . మన ప్రాచీన విద్యా విధానంలో వ్యాయామ, యుద్ధ విద్యలకు ప్రముఖ స్థానం ఉండేది. విలువిద్య, వేట, కత్తి సాము, గుర్రపు స్వారి, వంటివి బాల్యం నుంచే పాఠాల్లో భాగమయ్యేవి. యోగ నేర్చుకోవడం విద్యార్థుల ప్రణాళికలో ఉండేది. ఫలితంగా పిల్లల్లో శరీరక దారుఢ్యంతో పాటు మానసిక దృఢత్వం అలవాడేవి. రోజుకు కనీసం గంట వ్యాయామం చిన్నారులకు చాలా మేలు చేస్తుందని అన్నారు. పురాతన కాలంలో విల్లు విద్యకు ఎంతో ప్రాధ్యానత ఉండేదని.. అయితే రాను.. రాను మరుగున పడుతున్న ఇటువంటి క్రీడలను ప్రోత్సహించాలని,. ఈ నాటికీ ఈ కళ జాతీయంగానూ, అంతర్జాతీయం గానూ క్రిడల పోటీలలోనూ ప్రవేశ పెట్టారు. అధునిక ప్రపంచంలో, ప్రపంచ వ్యాపితంగా ఈ విలువిద్య ఈ నాటికీ ఎంతో ప్రఖ్యాతి వహించిందని గుర్తుచేశారు . అయితే ఆర్చారీ(విలు విద్య) లో ఉత్సాహం ఉన్నవారిని గుర్తించి... తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పిస్తున్నామని . రాబోయే రోజులో జాతీయంగానూ, అంతర్జాతీయం స్తాయిలో మానుకోట జిల్లా నుండి ఆర్చారీ(విలు విద్య) లో సత్తా చాటడమే లక్యంగా ఈ ఉచిత ఆర్చారీ(విలు విద్య) శిక్షణ శిబిరాన్ని వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆ కార్యక్రంలో పాల్గొన్న మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు ,నైపుణ్యం అవసరం. దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామ ర్థ్యాలు యువత సొంతం. మార్పు రావాల్సింది యువతలో, మార్పు తేవాల్సింది కూడా యువతే. దురదృష్టవశాత్తు నేటి యు వత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను ,శక్తిసామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారు గంజాయి,డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతున్నదని ఆవేదన వ్యక్తంచేసారు , చెడు అలవాట్లకు దూరంగా ఉండి లక్ష్య సాధన కోసం కృషి చేస్తే అనుకున్న స్థాయిని తప్పకుండా చేరుకుంటారని చెప్పారు. ఇప్పుడు యువత ప్దరులు పట్టకుండా ఉండడం కోసం సాదుల ముత్తయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత ఆర్చారీ(విలు విద్య) శిక్షణా శిభిరాన్ని ఎసిపి సాదుల సారంగపాణి ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు .ఆర్చారీ(విలు విద్య) కోచ్ పుట్ట శంకరయ్య మాట్లాడుతూ .ఇప్పటికే తను ఖమ్మం జిల్లా నుండి జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో నేషనల్ కూడా ఆడిన పిల్లలు ఉన్నారాని . భవిషత్తులో తన స్వంత్ జిల్లా మహబూబాబాద్ నుండి కూడా ఆర్చారీ(విలు విద్య లో మరింత ఎత్తుకు ఎదిగి ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించాలన్నదే లక్ష్యంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని , అందుకు నేటి యువత శీతల్ దేవి ఒక భారతీయ పారా-ఆర్చర్ (విలుకత్తె), ఆమె చేతులు లేకుండానే కాళ్లతో విలువిద్యలో ప్రపంచ రికార్డులు సృష్టించి, పారాలింపిక్స్‌లో పతకం గెలిచి, అర్జున అవార్డు పొందిన అసాధారణ క్రీడాకారిణి,ఆమె పట్టుదల, అంకితభావం ఎందరికో స్ఫూర్తిదాయకం అని నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకోని ఆర్చారీ(విలు విద్య) రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమలో ట్రస్టు నిర్వాహకులు బాల్ బ్యాట్ మెంటన్ క్రీడాకారుడు సాదుల ప్రకాష్ , ప్రముఖ వ్యాపారవేత్త శ్రీరంగం మురళి కృష్ణ, జిన్నా రెడ్డి వెంకటేశ్వర్లు,ముల్లంగి ప్రతాప్ , మాదవపెద్ది శశి వర్ధన్ రెడ్డి,జాతి ఖోఖో క్రీడాకారుడు బొడ్డుపల్లి ఉపెంద్రం, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది తుంపిళ్ల శ్రీనివాస్, హై స్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ కేదాసు వాసుదేవ్, మర్నేని రఘు ,కొమ్మినేని రవిందర్ ,చందా గోపి, శిరంశెట్టి రఘు , బోనగిరి గిరిధర్ గుప్త ,సాదుల ఉపేందర్ ,సాదుల రఘువీర్ ,నూకల బాలకృష్ణ రెడ్డి,హరికృష్ణ రెడ్డి , తుంపిల్ల కావ్యన్, ఆర్చారీ(విలు విద్య) కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.